# బిఆర్ఎస్‌కు సిద్ధులు గుడ్ బై..



2 లో

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 22 | మార్చి | 2024 | పేజీలు : 10



# స్మార్ట్ సైన్యం




హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 21, మేజర్‌న్యూస్: స్మార్ట్ ఫోన్ సౌకర్యం ప్రజలకు అందుబాటులోకి రావడంతో ఎన్నికలకు సంబంధించి మల్టీపుల్ ఆప్షన్లతో యాప్‌లను ఈసీ సిద్ధం చేసింది. ప్రజాస్వామ్యానికి పునాదిగా ఉండే ఓటరు సౌలభ్యం కోసం సులభతరమైనఆప్షన్లను యాప్‌లో పొందుపర్చారు. ప్రస్తుత డిజిటల్ యుద్ధంలో వేగవంతమైన ఇంటర్నెట్ అందుబాటు లోకి రావడంతో మెజార్టీ ప్రజలకు స్మార్ట్ ఫోన్ సౌకర్యం ఉన్న విషయం తెలిసిందే. ఎన్నికల నేపథ్యంలో ప్రజల భాగస్వామ్యానికి కీలకంగా ఉండే యాప్‌లను కేంద్ర ఎన్నికల సంఘం అందుబాటు లోకి తెచ్చింది. సజావుగా పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు ప్రజాస్వామ్య పరి రక్షణ , జవాబుదారీతనం కోసం అధికారిక యాప్‌లను రూపొందించింది మిగతా 2లో..

**ఒక్కో పనికి ...
ఒక్కో యాప్
సరికొత్త
యాప్‌లతో
ఓటర్లకు సమస్త
సమాచారం**





## కోటగుళ్లలో తెలంగాణ రీజినల్ కమాండెంట్ ప్రత్యేక పూజలు

2 లో

పాఖల ఆయకట్టు రైతులకు


## ఈసారన్నా పట్టాలచ్చేనా

32 వేల ఎకరాలకు సాగు నీరు

పంట పొలాలు ఎక్కువ, పట్టాలు తక్కువ

ఈ ప్రభుత్వంమైన రైతుల కళ నెరవేర్చుతుందో చూడాలి

2 లో



సూర్య SURYAA విలేకరులు కావలెను

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో న్యూస్ కంట్రిబ్యూటర్లు గా పనిచేయుటకు ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం.

స్థానిక సమస్యల పట్ల అవగాహన,తెలుగుభాషలో ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు అర్హులు.

జయశంకర్ జిల్లా పరిధిలోని :

రేగొండ, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి, మహాముత్తారం, పలిమెల, మహాదేవపూర్, కాళేశ్వరం,

మండలాల నుండి ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు.

Cell: 9949749675




## కోటగుళ్లలో తెలంగాణ రీజినల్ కమాండెంట్ ప్రత్యేక పూజలు

గణపురం మార్చి 21 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గురువారం సాయంత్రం తెలంగాణ రీజినల్ కమాండెంట్ ఇసుకపల్లి రామశేషమూర్తి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ వారిని సాదరంగా ఆహ్వానించి అర్చన అభిషేకం నిర్వహించిన అనంతరం శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మాని ంచారు.

## బిఆర్ఎస్‌కు సిద్ధులు గుడ్ బై..

హనుమకొండ సూర్య ప్రతినిధి మార్చి 21, మేజర్ న్యూస్: తొలి మళ్లీ దశ తెలంగాణ పోరాట యోధుడు తిప్పన సిద్ధులు టిఆర్ఎస్ కు గుడ్ బై చెప్పారు. భద్రాచలం చెందిన తిప్పన సిద్ధులు రెండు దశాబ్దాల కాలంగా బి ఆర్ ఎస్ లో కీలక క్రియాశీలకంగా వ్యవహరించారు. కొంతకాలంగా పార్టీ రాష్ట్ర నాయకులు తీరుపట్ల అసంతృప్తితో దూరంగా ఉన్నారు. ఈ క్రమంలో ఆయన టిఆర్ఎస్ కి రాజీనామా చేశారు. మంగళవారం తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోదండరాం సమక్షంలో హైదరాబాద్ లో టీజేయస్ పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా తిప్పన సిద్ధులు మాట్లాడుతూ 1969లోతెలంగాణ తొలితరం ఉద్యమం లో ,2001 మలి విడత ఉద్యమం లో చురుగ్గా పాల్గొన్న విషయం గుర్తు చేశారు.తొలి విడత లో నాలుగు సార్లు జైలు కు వెళ్ళానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావన అనంతరం రెండు దఫాలు అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ నాయకత్వం తనను విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ ఓటమి చెందిన నాయకత్వంలో మార్పు రాకపోవడం తనను ఎంతో కలిచి వేసిందని అన్నారు. కాగా టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరాం మాట్లాడుతూ తిప్పన సిద్ధులు సేవలను బిఆర్ఎస్ నాయకత్వం విస్మరించటం శోచనీయమన్నారు.

## పొనగండ్లలో పోషన్ పక్వాడా కార్యక్రమం



భూపాలపల్లి రూరల్ ( రేగొండ) , మార్చి 21, సూర్య న్యూస్: రేగొండ మండలం పొనగండ్ల గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంలో గురు వారం పోషన్ పక్వాడా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ సుజాత మాట్లాడుతూ పోషక విలువలు గల చిరు ధాన్యాలతో కూడిన ఆహార పదార్థాలను గర్భిణిలు తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం చిరు ధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలతో పోషకాహార పదార్థాలను ప్రదర్శించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ సుజాత, పంచాయతీ కార్యదర్శి పద్మ, అంగన్ వాడీ టీచర్లు మంజుల, కల్పన, రజిని , ఎఎన్ఎం రమాదేవి, ఆశా వర్కర్స్ రజిత, స్వర్ణలత, కారోబార్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ సైన్యం

మొదటి పేజీ తరువాయి..

ఓటు నమోదు, మార్పులు, చేర్పులు చేసుకునే అవకాశంతో పాటు పోటీల్లో ఉన్న రాజకీయ పార్టీల అభ్యర్థుల పూర్తి బయోడేటాను ప్రజలు తెలుసుకునే అవకాశాన్ని ఈ యాప్‌ల ద్వారా ఈసీ కల్పించింది. సరికొత్త యాప్ లతో ఈసీ ఓటర్ల కు సమస్త సమాచారం అందిస్తుంది.

### ఓటరు హెల్ప్ లైన్ యాప్....

ఓటరు సంబంధిత సేవలను యాక్సెస్ చేసేందుకు విప్లవాత్మక మార్పులను ఈ యాప్‌లో పొందుపర్చారు. ఎన్నికలకు సంబంధించిన సేవలను పొందేం దుకు ప్రజలకు అనుసంధాన కర్తగా ఈ యాప్ ద్వారా ఈసీఐ వ్యవహ రిస్తుంది. దీనిలో కొత్తగా ఓటును నమోదు చేసుకోవచ్చు. ఓటును సవరిం చుకోవచ్చు. డిజిటల్ ఓటరు స్లిప్‌ను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఓటర్ల జాబితా లోని జన ాభా, ఇతరుల పేర్ల వివరాలను తెలుసుకోవచ్చు. ఎన్నికలకు సంబంధించిన తాజా సంక్షిప్తి సమాచారాన్ని తెలుసుకోవచ్చు. ఫిర్యాదులు చేయవచ్చు.

### సీ విజల్ యాప్....

ఎన్నికల ప్రవర్తన నియమావళి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించే వారిపై పౌర అస్త్రాన్ని ఈ యాప్ ద్వారా ఈసీ ప్రయోగించనుంది. కోడ్ ఉల్లంఘ నలకు పాల్పడే వారి వివరాలను ఈ యాప్‌లో పొందు పర్చేందుకు ప్రజలకు వీలు కల్పించింది. ప్రజలు ఈ యాప్ ను తెరచి ఉల్లంఘన రకాన్ని ఫోటో, వీడియో తీసి ఎన్నికల సంఘానికి పంపొచ్చు. లోకేషన్ సమయంతో సహా పారదర్శకమైన ఫిర్యాదును ఎన్నికల సంఘం స్వీకరిస్తోంది. ఎన్నికలకు సంబం. దించిన వివాదాలు, పైరవీలు సైతం ఫోటో, వీడియో తీసీ ఈసీకి పం పొచ్చు. ఇచ్చిన పురోగతిని ట్రాక్ చేసుకునే అవకాశం ఈ యాప్‌లో ఉంది.

### ఓట్ ఫ్రం హోమ్....

ఎన్నికల ప్రక్రియ లో ప్రత్యక్షంగా పాల్గొనలేని దివ్యాంగులకు సాక్ష్యం యాప్ అత్యంత సులువైన సాధనం. దివ్యాంగులు వారి ఓటు హక్కు ను వినియోగించుకునేందుకు ఈ యాప్‌లో నమోదు చేసుకోవచ్చు. ఎన్నికల సేవలను అభ్యర్థించడానికి దోహద పడుతుంది. ఇందులో వాయిస్ టైపింగ్ టూల్ , యాక్సెస్ బిలిటీ ఫీచర్లు , పోలింగ్ స్టేషన్ ల సమాచారం ఉంటుంది. ఈ యాప్ ద్వారా ఫిర్యాదులు కూడా చేయొచ్చు.

### సువిధ యాప్...

ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ పార్టీల అభ్యర్థులు తాము నిర్వహించేందుకు సభలు, సమావేశాలు, ఇతర ప్రచార కార్యక్రమాలకు అధికార యంత్రాంగం నుంచి ముందస్తుగా అనుమతి పొందాల్సి ఉంటుంది. గతంలో అయితే మాన్యువల్‌గా రిటర్నింగ్ అధికారుల నుంచి అనుమతు లు తెచ్చుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం వీటి కోసం అభ్యర్థులు వారి అనుచరులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని ఉండదు. వీటికి సంబంధించిన అనుమతులను సువిధ యాప్ ద్వారా ఆన్లైన్‌లోనే జారీ చేస్తారు.

### ఓటర్లకు సమాచారం అందించేందుకు...

ఓటర్లకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేందుకు పబ్లిక్ పోర్టల్ ను అందుబాటులోకి తెచ్చారు. తమ ఓటు ఉందా లేదా ఉంటే ఏ పోలింగ్ కేంద్రంలో ఉంది ఆ పోలింగ్ కేంద్రం ఎక్కడ ఉంది. బూత్ లెవల్ అధికారి ఎవరు , ఫోటో ఓటరు గుర్తింపు కార్డు సంఖ్య వంటి ఓటర్లకు అవసరమైన సమస్త సమాచారాన్ని తెలుసుకునేలా ఏర్పాటు చేస్తున్నారు

### అన్నీ ఒక్క చోటే లభ్యం...

అండ్రాయిడ్ యూజర్లకు గూగుల్ ప్లే స్టోర్‌లో ఐవోఎస్ యూజర్లకు యాప్ స్టోర్‌లో ఈ యాప్ లు అందుబాటులో ఉన్నాయి. అక్కడ నుంచి యాప్‌లను డౌన్లోడ్ చేసుకొని ప్రత్యేక వ్యక్తిగత ఖాతాను సృష్టించుకోవాలి. పేరు, పిన్కోడ్ , చిరునామా , ఫోన్ నెంబర్ వివరాలను అందించాలి. ఆ తరువాత యాప్ పని చేస్తుంది. ఏయాప్‌లో ఏ వివరాలు ఉన్నాయో సరి చూసుకొని వాటిల్లో లభ్యమయ్యే సమాచారంతో పాటు సేవలను వినియోగించుకోవచ్చునని అధికారులు తెలిపారు.

## పాఖల ఆయకట్టు రైతులకు ఈసారన్నా పట్టాలచ్చేనా

ఖానాపూర్ మర్చి 21, సూర్య న్యూస్: ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ కు 3 కిలోమీటర్ల దగ్గర ఉన్నటువంటి పాఖల్ చెరువు కింది ఆయకట్టు 32వేలఎకరాలు సాగు నీరు అందిస్తుంది.కాని 32వేల ఎకరాలలో పంట పొలాలకు పట్టాలు తక్కువ, గతంలో అందదా 800 పట్టాలె ఉండేవి గత బిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇవ్వడంతో మొత్తం 3354 పట్టాలు మాత్రమే ఉన్నాయ్ కాని బీసీ,ఎస్సీ,ఇతర రైతులు పంట పొలాలకు,అరవై ఏండ్లగా పంట పొలాలకు పట్టాలేవు, ఇంతవరకు పట్టాలు లేని రైతులె ఎక్కువ గత ప్రభుత్వంలో అందరికి పట్టాలుస్తామని అన్నారు. కాని ఇవ్వలేదు. ఈ ప్రభుత్వంమైనా పాఖల ఆయకట్టు కింది సంగెం, జాలు బంధం, కాలువ రైతులకు పట్టాలు ఇచ్చేనా అని పలువురు రైతులు కోరారు. పాఖల నీరు మొదటగా అందెది అశోక్ నగర్లోని రైతుల పంట పొలాలకె, కాని అశోక్ నగర్ రైతులకు పట్టాలు తక్కువ, పంట పొలాలు ఎక్కువ, ఈ



ప్రభుత్వంమైన రైతులకు పట్టాభూములు ఇవ్వాలని కోరుతున్నారు.రైతులు వారి అరవై ఏండ్ల కళ ఈ ప్రభుత్వంమైనా నెరవేర్చుతుందో లేదో చూడాలి.

## రంజాన్ పండుగ తోఫా పేద ముస్లిం లందరికీ అందజేయాలి



### ఆర్డీవోకు వినతి పత్రం అందజేత

ఆత్మకూర్ మార్చి 21,( సూర్య న్యూస్):రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులందరికీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న రంజాన్ పండుగ తోఫా ( ప్యాకెట్లను) ఎక్కువమందికి అదే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీ కోఆప్షన్ సభ్యుడు ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి బాబు మియా (చిరు) అన్నారు బాబు మియా ఆధ్వర్యంలో గురువారం పరకాల ఆర్డిఓ కు వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం బాబు మియా( చిరు)మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఏటా పరకాల నియోజకవర్గానికి కేవలం 3 లక్షల రూపాయలు 1500 మందికి మాత్రమే రంజాన్ తోఫా ప్యాకెట్లను అందజేస్తున్నారని అవి సరిపోవడం లేదు అన్నారు. ఈ ఏడాదిలో జరిగే రంజాన్ పండుగకు మండలానికి లక్ష రూపాయల చొప్పున నిధులను మంజూరు చేసి 1000 మందికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం పేద ముస్లింలకు అందజేస్తున్న తోఫా ఇఫ్తార్ విందు ముస్లిం సోదరులందరికీ సక్రమంగా అందడం లేదని ఆయన వాపోయారు. గతంలో అధికారుల దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ ముస్లిం సోదరులకు ఎలాంటి న్యాయం జరగడంలేదని ఆయన అన్నారు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకివిజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఆయన వెంట పరకాల నియోజకవర్గ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ప్రజలకు తాగునీరు అందించేందుకు చర్యలు





### త్రాగునీరు అందించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి21, మేజర్ న్యూస్(సూర్య): వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లాలోని 461గ్రామపంచాయతీ లతో పాటు మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ, తొర్రూర్, మున్సిపల్ ఏరియాలలో ప్రజలకు అందిస్తున్న త్రాగునీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 461 గ్రామపంచాయతీలు మున్సిపల్ పరిధిలో క్షేత్రస్థాయిలో ప్రజలకు త్రాగునీరు (మిషన్ భగీరథ) ద్వారా అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఎక్కడైతే నీటి కొరత ఉన్నచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం తాగునీటి సరఫరా అందించాలనీ సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను రూపొందించాలని, తాగునీటి సరఫరా నిరంతరం అందించాలని, త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా బోరు బావులు,హ్యాండ్ పంపులు మరమ్మతులు చేపట్టాలని, నీటి వనలరులపై నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ట్రైబల్, వెనుకబడిన తరగతులు , తదితర వసతి గృహాల్లో నిరంతరం త్రాగునీరు అందించాలని అన్నారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ (గ్రిడ్) ఈఈ సురేందర్, డిపివో హరి ప్రసాద్, మిషన్ భగీరథ (ఇంట్రా) కృష్ణారెడ్డి, డోర్నకల్, తొర్రూర్, మరిపెడ, మహబూబాబాద్, మున్సిపల్ కమిషనర్లు నరేష్ రెడ్డి, శాంత కుమార్, వెంకటేశ్వర్లు, రవీందర్, బిసి, ఎస్సి, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ నరసింహా స్వామి ,బాలరాజు, ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీజీఈ రవీందర్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి

### ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం పై చర్యలు తీసుకోవాలి

### అకారణంగా డిబారైన విద్యార్థులను మళ్లీ పరీక్షలు రాయించాలి

### అంబేద్కర్ సంఘం మండల శాఖ డిమాండ్

గణపురం మార్చి 21 మేజర్ న్యూస్ సూర్య: నలుగురు విద్యార్థుల డిబార్ కు కారణమైన ఏసీజీఈ మండల రవీందర్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాన్ని తొలగించాలని గణపురం మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు శనిగరం రాజేందర్ డిమాండ్ చేశారు. గురువారం గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేందర్ మాట్లాడుతూ మంగళవారం హిందీ పరీక్ష సందర్భంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందంలోని ఎంఈఓ దేవా మలహర్ డిటి సుంకరి శ్రీనివాస్ లు మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల పరీక్షా కేంద్రంలో తీష్ట వేసి రెండు గంటల పాటు విద్యార్థులను భయభ్రాంతు లకు గురి చేశారన్నారు. విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ చిట్టీలు ఉన్నాయంటూ వికృతంగా తనిఖీలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏసీజీఈ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలోనే వీరు పరీక్ష కేంద్రంలో ఈ విధంగా ప్రవర్తించారని వీరి కక్షపూరిత ధోరణితో నలుగురి విద్యార్థుల జీవితాలు ఆగమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత మంగళవారం హిందీ పరీక్ష సందర్భంగా మోడల్ పాఠశాల పరీక్షా కేంద్రంలో జరిగిన ఘటనపై జిల్లా కలెక్టర్ వెంటనే విచారణకు ఆదేశించి బాధ్యులైన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని రాజేందర్ డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిలువేరు ఉదయాకర్, తిక్క రాధాకృష్ణ, భాస్కర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.



### తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో

# నాటు సారా పట్టివేత

### ఆబ్కారి సబ్ ఇన్స్పెక్టర్ రవళి



తొర్రూర్ మార్చ్ 21 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్బిఐ బ్యాంక్ ఎనక గల్లీలో తొర్రూర్ ఆబ్కారి సబ్ ఇన్స్పెక్టర్ రవళి తమ సిబ్బందితో రైడింగ్ చేసే క్రమంలో పోలీస్ జీప్ సౌండ్ విని అజ్ఞాత వ్యక్తులు నాలుగు రెండు లీటర్ల థమ్సప్ బాటిల్లలో నాటు సారాను గల్లీలో వదిలి వెళ్ళినారు. అజ్ఞాత వ్యక్తులు కోసం గాలింపు చేసిన దొరకలేదు. నాటు సారా బాటిలను వదిలిన బాటిల్లను గురువారం మధ్యాహ్నం 12 గంటల పది వంటినిమిషాలకు ఆప్కారి సబ్ ఇన్స్పెక్టర్ రవళి తమ సిబ్బందితో బాటిల్లను స్వాధీనం చేసుకొని పోలీసు వెహికల్ లో తీసుకెళ్లి నారు.

## మండల పార్టీ అధ్యక్షుడి కుటుంబానికి పరామర్శ



డోర్నకల్ మార్చ్ 21: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ మండలం తోడేళ్లగూడెంలో కురవి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట.లాలయ్య గారి మామ(బావ) స్వర్గస్థులవగా పార్థివదేహాన్ని



సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన భారస జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్. కవిత డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్వారివెంట తోట.లాలయ్యజడ్పీకో ఆప్షన్ సభ్యులు మహబూబ్ పాషా,బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్.రవినాయక్సర్పంచ్ అంజయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు లాలూమియా బిఆర్ఎస్ నాయకులు రాము, గణేష్,బాలు తదితరులున్నా.

# తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ టీం కోచ్‌గా పర్వతాల కుమారస్వామి



ఏటూరునాగారం. మార్చి.20. మేజర్ న్యూస్: ములుగు జిల్లా ఏటూర్ నాగారం కేంద్రానికి చెందిన పర్వతాల కుమార స్వామి ఈనెల 23 నుండి 27 వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న 45వ జాతీయ హ్యాండ్ బాల్ జూనియర్ బాలుర ఛాంపియన్షిప్ పోటీలలో తెలంగాణ హ్యాండ్ బాల్ జూనియర్ బాలుర టీం పాల్గొనడం జరుగుతుందని ఈ టీం కోచ్ గా పర్వతాల కుమారస్వామి నియమించినట్టు తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్యామల పవన్ కుమార్ ( ఇండియా జాయింట్ సెక్రెటరీ) గారు ఒక ప్రకటనలో తెలిపారు టీం కోచ్ గా ఎంపిక అయినా పర్వతాల కుమారస్వామిని తెలంగాణ హ్యాండ్ బాల్ రెఫరీ బోర్డు చైర్మన్ కే ఇంద్రసేనారెడ్డి గారు, హ్యాండ్ ఫ్యామిలీ మెంబర్, ములుగు జిల్లా పెద్దలు అభినందనలు తెలియజేశారు.

## టిపిసిసి సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్‌కి

# రాజ్యసభ సీటు కేటాయించాలి

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని గెలిపించడంలో కీలకపాత్ర పోషించాడు**

**లంబాడి సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పిస్తే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో 17కు 17 స్థానాలు గెలిపిస్తాం**

**బయ్యారం ఉక్కు నిర్మాణానికి కృషి చేస్తారు**

**ఎల్,హెచ్,పి,ఎస్ ఏక్ మత్రో వ్యవస్థాపక అధ్యక్షులు వాంకుడోత్ మంగీలాల్ నాయక్**





బయ్యారం మార్చి 21 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో ఎల్, హెచ్,పి,ఎస్, ఏ మత్రో వ్యవస్థాపకులు, వాంకుడోత్ మంగిలాల్ నాయక్ విలేఖల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీపీసీసీ సభ్యులు డాక్టర్ లాకవత్ లక్ష్మీనారాయణ నాయక్ గత 35 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని చుట్టూ ఉండబడే అనుచర వర్గాన్ని కాపాడుకుంటూ వస్తున్నారు. అలాగే వారి భార్య ధనవంతి 2006 నుండి 2011 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గా యానలేని సేవలు అందించారు. 2018 నుండి 2023 వరకు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జిగా కొనసాగారు. మరియు డాక్టర్ లక్ష్మీనారాయణ ఎంబిబిఎస్ డిసిహెచ్, ఎం,ఎస్ జనరల్ సర్జన్ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు. హిందీ ఇంగ్లీష్ తెలుగు భాషలలో అనర్గాలంగా మాట్లాడగల సామర్థ్యం ఉంది అంతేకాదు మన తెలంగాణ సమస్యలను రాజ్యసభ సభలో వినిపించి బయ్యారం ఉక్కు నిర్మాణానికి పాటుపడతారని అన్నారు. అలాగే మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని గెలిపించడంలో కీలకపాత్ర పోషించాడు.మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గంలో ఉన్న తండాలను గూడెలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకొని కొన్ని పరిష్కరించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమపై పూర్తి అవగాహన ఉందని, ఉక్కు నిర్మాణానికి కృషి చేస్తానని పలు వేదికలపై హామీ ఇచ్చారని, భద్రాద్రి రామాలయం టెంపుల్ ని అభివృద్ధి చేస్తానని అలాగే ములుగు గిరిజన యూనివర్సిటీని నిర్మాణానికి పూర్తి బాధ్యత తీసుకుంటారని, మహబూబాబాద్ జిల్లా పరిధిలో ఎక్కువగా పండే పంట మిర్చిని ఆ పంట సీడ్స్ కంపెనీ కోసం కృషి చేస్తాడని కాబట్టి డాక్టర్ లాకవత్ లక్ష్మి నారాయణ నాయక్ లంబాడి సామాజిక వర్గం నుండి అవకాశం కల్పిస్తే లంబాడి సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పించారని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పై లంబాడి సామాజిక వర్గానికి పూర్తి నమ్మకం కలుగుతుందని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పదిహేడుకు 17 స్థానాలు గెలిపించుకుంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో బావుసింగ్, అర్జున్, మహేష్, వెంకన్న, చింటూ, నవీన్ తదితరులు పాల్గొన్నారు..

## నపౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



తొర్రూర్ మార్చ్ 21మేజర్ న్యూస్ ( సూర్య ): అంగన్వాడి కేంద్రాల్లో అందించే పోస్ట్కాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తోరూర్ సెక్టార్ అంగన్వాడీ సూపర్వైజర్ శోభా అన్నారు. గురువారం తొర్రూరు ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న ఒకటవ సెంటర్లో పోషణ పక్వాడ్ వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీ బాలింతలకు గర్భిణీలకు చిన్న పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో పాలు, గుడ్లు ,పౌష్టికాహారం., బాలామృతం అందిస్తున్నామని తెలిపారు. .బిడ్డ ఎదుగుదలకు తప్పనిసరిగా తల్లి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని కోరారు. చిరుధాన్యాలు. పాలతో చేసే పదార్థాలు తదితర పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు .రాజ సుకన్య., అంగన్వాడి టీచర్లు లలిత, సాంబలక్ష్మి, ఫిరోజా ,ప్రమీల , వైద్య సిబ్బంది వెన్నెల, ఆశ వర్కర్లు, గర్భిణీ బాలింతలు చిన్న పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో బోరింగ్లకు మహర్దశ



ఖానాపూర్ మర్చి 21, సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలంలోని పలు గ్రామంలలో మంచినీటి కొరత లేకుండా, కరబైనా బోరింగ్లను అన్నిటిని గుర్తించి రానున్న ఎండాకాలంలొ ప్రజలకు నీటి సమస్య లేకుండా ఉండడం కొరకు అయోధ్యనగర్ గ్రామ కార్యదర్శి ఉష గ్రామంలోఉన్న బోరింగ్లను రిపేర్ చేపించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలొ గ్రామ సింబ్బంది పాల్గొన్నారు.

## స్వీప్ పై అవగాహన సదస్సు




కేసముద్రం, మార్చి 21, మేజర్ న్యూస్ (సూర్య): పార్లమంట్ ఎన్నికలు-2024 లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో స్వీప్(ఎస్ వి ఈ ఈ పి) పై విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి డీఆర్డీఓ అధికారి పురుషోత్తం హాజరై మాట్లాడుతూ.. ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి వ్యక్తి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేయాలని, విద్యార్థులు తమ తల్లిదండ్రులు తప్పనిసరిగా ఓటు వేసేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు ఓటర్ అవగాహనపై వ్యాసరచన పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దారు దామోదర్, డిపిఎం రాజు, ఏపిఎం రాజీర్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ కొత్తగూడ మండల అధ్యక్షుడిగా యాదగిరి మురళి


కొత్తగూడ మార్చి 21 (మేజర్ న్యూస్ (సూర్య): కొత్తగూడ మండలం నూతన మండల అధ్యక్షులు గా మండల కేంద్రానికి చెందిన యాదగిరి. మురళి ని నియమించినట్టు బీజేపీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు యలమంచలి. వెంకటేశ్వర్ రావు మరియు ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ.బలరాం తెలిపారు.గురువారం రోజున మండలం లోని గుంజేడు దేవాలయం ఆవరణలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షులు గా యాదగిరి. మురళి ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షులు గా ఎన్నికైన యాదగిరి. మురళి మాట్లాడుతు పార్టీ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడుతానని, పార్టీ ని మండలం లో బలోపేతం చేస్తానని, రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కై కష్టపడి, పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేసి మండలంలోని ప్రజాసమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన బీజేపీ, మహబూబాబాద్,జిల్లాఅధ్యక్షులుయలమంచిలి. వెంకటేశ్వర్ రావు కు ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ. బలరాంకి, బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ. నవీన్ నాయక్ , బీజేపీ మాజీ మండల అధ్యక్షులువాసం.మునిందర్ ,జాడి .సారయ్య ,సంకెపల్లి. వెంకట్ రెడ్డి,కి జిల్లా నాయకులకు, మండల నాయకులకు,బూత్ అధ్యక్షుల కు ధన్యవాదములు తెలిపారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న సామాజిక తనిఖీ



తొర్రూర్ మార్చ్ 21 మేజర్ న్యూస్ (సూర్య ): తొర్రూరు మండలంలోని 29 గ్రామపంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2022 23 సంవత్సరంలో జరిగినటువంటి అభివృద్ధి పనులపై సాట్ వారి ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా తొరూరు మండలం అమ్మాపురం గ్రామంలో జరిగినటువంటి ఉపాధి హామీ పనుల లో భాగంగా కూలీలకు గాను 9,19,216 రూపాయలు, మెటీరియల్ ఖర్చులకు గాను 3,20,573 రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని వీటికి సంబంధించిన కొలతల పుస్తకాలు మరియు మస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని అమ్మాపురం బి.ఆర్పి .వేల్పుల. యాకయ్య, అన్నారు. అమ్మాపురం గ్రామంలోని శ్రీరాములకుంటలో జరిగిన రేగడి పూడిక తీత పనులకు సంబంధించిన కొలతలను పంచాయతీ కార్యదర్శి. శ్రావణి, సమక్షంలో బి.ఆర్పి. యాకయ్య పని ప్రదేశాన్ని భౌతికంగా పరిశీ లించిన అనంతరం కొలతలు తీసుకోవడం జరిగింది. ఈ కార్య క్రమంలో వి ఎస్ .ఏ .కుర్ర. సాత్విక్, ఉపాధిహామీ ఫీల్ అసిస్టెంట్, యాకయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పదో తరగతి పరీక్షల సరళి పరిశీలన



### థర్డ్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ పేపర్‌కు
### 99.90 శాతం మంది విద్యార్థుల హాజరు
### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మార్చి 21, సూర్య న్యూస్: పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో భాగంగా పరీక్ష కేంద్రంలో మౌలిక వసతులు సరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ను కలెక్టర్ సందర్శించి, పరీక్షల సరళిని ఆయన పరిశీలించారు. అలాగే వైద్య శిబిరాన్ని పరిశీలించి, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ తో లోనికి ఎవరిని అనుమతించవద్దని పేర్కొన్నారు. అదే విధంగా డీఈఓ, చీఫ్ సూపరింటెండెంట్ ల నుంచి పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బందిని తనిఖీ చేసి అనుమతించాలన్నారు. ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా పరీక్షలు



సజావుగా జరిగేలా చూడాలన్నారు. ప్రహరీ గోడ సరిగా లేని చోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. థర్డ్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 6698 మంది విద్యార్థులకు గాను 6691మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఆయన తెలిపారు. ఏడుగురు విద్యార్థులు గైర్హాజర య్యారని, 99.90 శాతం విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు చెప్పారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి రాము, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎదిరా కాలనీ గ్రామంలో కార్డన్ సెర్చ్



వెంకటాపురం నూగూరు మార్చి 21 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎదిరా కాలనీ గ్రామంలో గురువారం ఎస్ఐ ఆర్ అశోక్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. మండలంలోని ఎదిరా కాలనీగ్రామం లో క్షుణ్ణంగా తనిఖీలు చేసిన అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ గుట్కా, గ్యాంబ్లింగ్, గుడుంబా, గంజాయి పట్టిక వంటి నిషేధిత పదార్థాలను అమ్మడం కానీ, రవాణా కానీ, నిల్వ ఉంచడం కానీ చట్ట రీత్యా నేరం.. కావున వాటికి సంబంధించిన సమాచారాన్ని పోలీసులకి తెలియజేయాలని గ్రామస్థులకు సూచించారు. మండల పరిధిలో గల ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాలకి సన్నద్ధమౌతున్న అభ్యర్థులు ఎవరైనా ఉంటే ప్రభుత్వం విడుదల చేసిన ఇ-నోటిఫికేషన్ కి ప్రణాళిక బద్ధంగా చదివి ఉద్యోగం సాధించాలని, సమయాన్ని వృధా చేయకుండా ప్రిపరేషన్ ని కొనసాగించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. అలాగే బయటి నుండి వచ్చే వ్యక్తులకి ఆశ్రయం కల్పించవద్దని, కొత్త అనుమానిత వ్యక్తులు ఎవరైనా వస్తే సమాచారం అందించాలని సూచించడం జరిగింది.బాల్యవివాహాలు, చిన్నవయ సులో ప్రేమ పేరుతో , బంగారు భవిష్యత్ నాశనం చేసుకోకుండా పోక్సో చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగింది.అలాగే గ్రామస్థులు ఎవరు కూడా అడివి జంతువుల వేట కోసం ఉచ్చులు కరెంట్ లాంటివి పెట్టి ప్రమాదాలకు కారణం కావద్దని, .అలాగే సైబర్ నేరస్థుల వల లో ఇరుక్కు పోకుండా ఆన్లైన్ మోసాల గురించి వివరించి చెప్పడం జరిగింది .ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడినట్లు అయితే కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.




# ఎన్నికల విధులపై అప్రమత్తంగా ఉండాలి



జనగామ అర్బన్, మార్చి21, సూర్య న్యూస్: ఎన్నికల విధులపై అప్రమత్తంగా ఉండాలని, నివేదికలను రోజువారీగా అందజేయాలని డిప్యూటీ ఎన్నికల అధికారి, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో ఎం,సి.సి., సోషల్ మీడియా, కంట్రోల్ రూమ్, కాల్ సెంటర్, ఎన్నికల నోడల్ అధికారులతో నిర్వహణ తీరుపై సమీక్షించారు ప్రతి నియోజక వర్గానికి 3 ఫ్లైయింగ్ సర్వేలన్స్, 3 స్టాటిస్టికల్ సర్వేలన్స్, 3 వీడియో సర్వేలన్స్, చొప్పున 3 నియోజక వర్గాలకు 27 బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాహనాలకు జి.పి.ఎస్. సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నా మన్నారు. సోషల్ మీడియా టీమ్ రోజువారీ నివేదిక ఇవ్వాలన్నారు. కాల్ సెంటర్ నిరంతరాయంగా పనిచేయాలని, నమోదైన కాల్స్ వివరాలు తెలియజేయాలన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా నమోదైన ఫిర్యాదు ల వివరాల నివేదిక అందించాలన్నారు. స్వీప్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని, ఓటు హక్కు విశిష్టత తెలియపర్చాలన్నారు. సమీక్ష సమావేశంలో జడ్పి సి.ఈ.ఓ.అనిల్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్, ఈ.డి.ఎం.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌ను కలిసిన అశోక్ స్టాలిన్



కేసముద్రం, మార్చి 21, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ నూతన చైర్మన్ గా ఎన్నికైన శ్రీనివాస్ రెడ్డి ని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు నద్దునూరి అశోక్ స్టాలిన్ గురు వారం హై దరాబా దులో మర్యాద పూర్వ కంగా కలిసి శుభాకాం క్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ.. శ్రీనివాస్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# గ్రామాల్లో ఘనంగా పోషణ పక్వాడ్ కార్యక్రమం

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట సెక్టార్ పరిధిలోని చెన్నారావుపేట 1, చెన్నారావుపేట 2, చెన్నారావుపేట ఎస్సీ కాలనీ, చెన్నారావుపేట 4, చెన్నారావుపేట 5, జోజిపేట నారాయణ తండా, సూర్యాపేట తండా గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ లు మంజుల, రాధలు మాట్లాడారు. సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంతో పోషక లోపం లేని గ్రామాలను తీర్చిదిద్దడం కోసం అంగన్వాడీల ద్వారా గర్భిణి స్త్రీలకు, చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం అందించడంలో అంగన్వాడి కేంద్రాలు ముందు భాగాన నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణి స్త్రీలు





చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని,పరిసరాల పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించారు. ఇంటిలో అనుకూలంగా అందుబాటులో ఉండే చిరుధాన్యాలను, ఆకుకూరలను కూరగాయలను ప్రదర్శన నిర్వహించారు.వాటి ద్వారా వచ్చే పోషక విలువల గురించి వివరించారు. మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అంతేకాక చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చిన్నారులతో తల్లులతో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ లక్ష్మీబాయి, దేవమ్మ, సరోజ, మంజుల, సునిత, విజయ, శౌరీలు, పాఠశాల ఉపాధ్యాయులు హమీదా బాను, ఆయాలు, ఆశా కార్యకర్తలు, తల్లులు, చిన్నారులు, పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలసిన ఐ.పి.ఎస్ అధికారి

వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 21 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు అటాచ్మెంట్ అయిన2020 బ్యాచ్ కు చెందిన ఐపిఎస్ అంకిత్ కుమార్ గురువారం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ను మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఐపీఎస్ అధికారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆరోగ్యకరంగా పోషణ పక్షం

**చిన్నారులకు అక్షరాభ్యాసంతోమొదలు**

**సూపర్వైజర్ ఉషారాణి**

**గర్భిణీలకు శ్రీమంత వేడుకలు అన్నప్రాసనలు**



నెల్లికుదురుమార్చి 21 మేజర్ న్యూస్(సూర్య): గర్భిణీలు చిన్నారులు నాణ్యమైన పోషకా హారం తీసుకుంటేనేఆరోగ్యవంతంగా ఉంటారని వావిలాల సెక్టార్ సూపర్వైజర్ ఉషారాణి అన్నారు. గురువారం మండలంలోని వావిలాల గ్రామంలో సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలోపోషకాహార పక్షం,ప్రీస్కూల్ ఎగ్జిబిషన్ నిర్వహించి ,చిన్నారులకు అక్షరాభ్యాసం ,గర్భిణీలకు శ్రీమంతం వేడుకలు, అన్నప్రాసనలు నిర్వహించారు.అనంతరం సూపర్వై జర్లు ఉషారాణి, మల్లీశ్వరి మాట్లాడుతూ చిన్నారులకు బాల్యారంభంలో ప్రీ స్కూల్ దశ పై అవగాహన కల్పించారు.ఉమెన్ ఎంపవర్ జనరల్ స్పెషలిస్ట్ అరుణ మాట్లాడుతూబాల్య వివాహాలు, లింగవివక్షత ,భ్రూణహత్యలపై అవగాహన కల్పించారు.ప్రతి బిడ్డని అంగన్వాడికేంద్రానికి పంపించాలని,పోషకాహారంపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం,మండల సూపర్వైజర్లు విజయ, నాగమణి, ఏఎన్ఎం వసంత,అంగన్వాడి టీచర్లు,ఆశా కార్యకర్తలు, బాలింతలు ,కిశోరబాలికలు,గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# ఇతర మతాలను గౌరవిస్తూ పండుగలను జరుపుకుందాం

## హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి

హనుమకొండ, మార్చి 21, సూర్య న్యూస్: ఇతర మతాలను గౌరవిస్తూ పండుగలను జరుపుకుందామని హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని హనుమకొండ డివిజనల్ పోలీసుల ఆధ్వర్యంలో పీస్ కమిటీనీ సమావేశాన్ని సుబేదారి స్వాగత్ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించారు. హనుమకొండ డివిజన్ పరిధిలోని వివిధ మతాలకు చెందిన మత పెద్దలు పాల్గొన్న ఈ సమావేశానికి హనుమకొండ ఏసీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకై అన్ని మతాల వారు ముందుకు రావాలని, శాంతిని పరి రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. సంతోషాల నడుమ మనం



పండుగలను జరుపుకుందామని అన్నారు.ముఖ్యంగా అందరు పోలీసుల సూచనలను తప్పక పాటించాలని ఏసీపీ తెలిపారు. కార్యక్రమంలో సుబేదారి, హనుమకొండ , కేయూ పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ రెడ్డి, సతీష్, సంజీవ్ తో పాటు అన్ని మతాలకు చెందిన మత పెద్దలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఘనంగా పోషణ పక్వాడ్ కార్యక్రమం

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట సెక్టార్ పరిధిలోని చెన్నారావుపేట 1, చెన్నారావుపేట 2, చెన్నారావుపేట ఎస్సీ కాలనీ, చెన్నారావుపేట 4, చెన్నారావుపేట 5, జోజిపేట నారాయణ తండా, సూర్యాపేట తండా గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ లు మంజుల, రాధలు మాట్లాడారు. సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంతో పోషక లోపం లేని గ్రామాలను తీర్చిదిద్దడం కోసం అంగన్వాడీల ద్వారా గర్భిణి స్త్రీలకు, చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం అందించడంలో అంగన్వాడి కేంద్రాలు ముందు భాగాన నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణి స్త్రీలు చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని,పరిసరాల పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించారు. ఇంటిలో అనుకూలంగా అందుబాటులో ఉండే చిరుధాన్యాలను, ఆకుకూరలను కూరగాయలను ప్రదర్శన నిర్వహించారు.వాటి ద్వారా వచ్చే పోషక విలువల గురించి వివరించారు. మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అంతేకాక చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చిన్నారులతో తల్లులతో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ లక్ష్మీబాయి, దేవమ్మ, సరోజ, మంజుల, సునిత, విజయ, శౌరీలు,



పాఠశాల ఉపాధ్యాయులు హమీదా బాను, ఆయాలు, ఆశా కార్యకర్తలు, తల్లులు, చిన్నారులు, పాల్గొన్నారు.

# వైద్యాధికారులతో సమీక్ష సమావేశం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ

వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చ్ 21 మేజర్ న్యూస్ (సూర్య)జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ అధ్యక్షతలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయము మీటింగ్ హాల్లో జిల్లాలోని వైద్యాధికారులతో పల్లెదావకాన డాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ సమావేశంలో డాక్టర్ కే వెంకటరమణ మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రతి గర్భిణీ స్త్రీని నమోదు చేసి వారికి మూడు పరీక్షలు ఉచితంగా నిర్వహించి వారికి అందించవలసిన ధనుర్వాతా టీకా, ఐరన్ పోలిక్ యాసిడ్ గోళీలు వివిధ పరీక్షలు నిర్వహించి తగు సేవలు అంది అందించి వైద్యాధికారిచే పరీక్షలు నిర్వహించి వారిని మానసికంగా ప్రభుత్వ దావకానలో ప్రసవించేటట్లు వారి కుటుంబానికి, వారికి మానసికంగా సిద్ధం చేసి తల్లి బిడ్డల ఆరోగ్య బాగుం డేటట్లు అవగాహన కల్పించాలని తెలిపినారు.ఎవరైనా ప్రభుత్వ దావకానలో ప్రసవాలు పొందినట్లయితే వారికి ఎం సి హెచ్ కిట్టు ఉచితంగా ఇవ్వబడునని తెలిపినారు.కొంతమంది అవగాహన లేకపోవడం వలన ప్రవేటు దావకానక వెళ్లి ఆర్థికంగా నష్టపోయి అనవసరమైన సిజేరియన్ ఆపరేషన్లు చేయించుకోవడం మానివేయాలని కోరినారు. ప్రైవేటు ఆసుపత్రులు అనవస రమైన అబార్షన్లు ,సి సెక్షన్ ఆపరేషన్లు నిర్వహిస్తే వారి పైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపినారు .మరియు జిల్లాలో ప్రతి ప్రైవేటు హాస్పిటల్ ను రిజిస్ట్రేషన్ చేసుకొని నిబంధనల ప్రకారం నిర్వహించుకోవాలని తెలుపుతూ, ఎవరైనా గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారి పైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపినారు.అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సుందర్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్కరు టీబీ పైన అవగాహన చేసుకుని వారికి టీబీ లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ దావకానలో ఉచితంగా పరీక్షలు చేయించుకొని వైద్యాధికారుల చే అందించే చికిత్సల ద్వారా టీబీ ని నయం చేసుకోవడానికి ముందుకు రావా





లని కోరినారు. డిప్యూటీ డి ఎమ్ ఎచ్ ఓ డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ జిల్లాలో అసంక్రమిత వ్యాధులు అధిక రక్తపోటు, మధుమేహము, క్యాన్సర్, మెదడుకు సంబంధించిన వ్యాధుల కొరకు 30 సంవత్సరాలు నిండిన వార ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకొని ప్రభుత్వం వారు అందించే ఉచిత సేవలను వినియోగించుకొని ఆర్థికంగా నష్టపోకుండా తగిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు.తెలంగాణ డయాగ్నస్టిక్స్ సెంటర్లో ఉచితంగా అన్ని రకాల పరీక్షలు చేయించుకోవడం వలన వారికి ఉన్న వ్యాధులను సులభంగా గుర్తించడం జరుగుతుంది ,కాబట్టి ఇలాంటి అవకాశాన్ని ఉపయోగించుకొని ఆరోగ్య తెలం గాణ దిశగా ముందుకు రావాలని కోరినారు. ప్రతి పీఎస్సీలో వైద్యాధికారులు అన్ని రకాల సేవలు అందించి ఉత్తమ ఆరోగ్య కేంద్రాలుగా నమోదు చేసుకోవడానికి ఎన్క్వాస్ వారు ప్రతి ప్రాధనలకు ముందు ఉండాలని కోరినారు. డాక్టర్ ప్రకాష్ జిల్లా ఇమినైజేషన్ అధికారి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 18 సంవత్సరాల వయసు వరకు వారికి అందించవలసిన వివిధ రకాల వ్యాధి నిరోధక టీకాలను సమయానుకూలంగా అందించి ఎలాంటి వ్యాధులకు గురికాకుండా ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు నిరంతరం పర్యవేక్షించి వారికి అందించవలసిన సేవలను అందించి,ప్రభుత్వం సూచించిన సూచికల మేరకు 100% అమలు చేయాలని తెలిపినారు .ప్రతి పల్లెదావకానలో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడానికి ఈ సంజీవిని ద్వారా, వెల్నెస్ ఆక్టివిటీస్ ద్వారా ,సేవలందిస్తూ ప్రభుత్వం అందించే ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని కోరినారు. మానసికంగా సమస్యలతో బాధపడుతున్న వారికి మన మనకు సైక్రియాటిస్టు డాక్టర్ భరత్ కుమార్ అందుబాటులో ఉన్నారు కాబట్టి వారి సేవలను ఉపయోగించుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణఅడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సుందర్ సింగ్, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ గోపాలరావు, డాక్టర్ ప్రకాష్, వైద్యాధికారులు, పల్లె దావకాన డాక్టర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్‌తో మెరుగైన ఫలితాలు




## రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్‌కి హోల్ సర్జన్ డాక్టర్ సునీల్ దాచేపల్లి

హనుమకొండ టౌన్, మార్చి 21, మేజర్ న్యూస్ : రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ అనే అత్యాధునిక పద్ధతుల ద్వారా మోకాళ్ళ అరుగుదల వల్ల వచ్చే నొప్పులను పూర్తిగా తొలగిస్తు మంచి ఫలితాలు సాధిస్తున్నామని సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ కి హోల్ సర్జన్ డాక్టర్ సునీల్ దాచేపల్లి అన్నారు. గురువారం హనుమకొండ అశోక్ హోటల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ సునీల్ మాట్లాడుతూ తను గాంధీ మెడికల్ కళాశాలలో చదువు అభ్యసించిన తర్వాత పది సంవత్సరాలు లండన్లు అత్యాధునిక పద్ధతుల ద్వారా ట్రైనింగ్ పొందడం జరిగిందని 2014లో భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత లండన్ లో అభ్యసించిన అత్యాధునిక పద్ధతులను ఇప్పుడు అమలు చేస్తూ 400 రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. చాలామంది శాస్త్ర చికిత్సకు భయపడి ఇంజక్షన్లు మాత్రమే వేసుకుంటారని ఇంజక్షన్లతో పూర్తిగా నయం కాదు అని తెలిపారు. మొదటి రెండు స్టేజిలో ఇంజక్షన్ పనిచేస్తుంది మూడో స్టేజీలో పెయిన్ కిల్లర్ లేకుండా మందులు తో నడిపిస్తారు నాలుగో స్టేజిలో మాత్రం తప్పకుండా ఆపరేషన్ చేయాల్సిందే అని తెలిపారు. వందల తొంబై తొమ్మిది మంది కాల్షియం టాబ్లెట్లు వాడాలని సూచించారు. తక్కువ ఖర్చులో అత్యధిక సర్జరీని సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ చేయించుకున్న పేషెంట్లు మనమ్మ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధువరులను ఆశీర్వదించిన మోకుదెబ్బ నాయకులు

నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): పట్టణానికి చెందిన వేముల సునీత -రవి గౌడ్ ల కుమారుడు దిలీప్ గౌడ్ వివాహము చెన్నరావుపేట మండలం లింగాపురం గ్రామానికి చెందిన మచ్చిక హేమలత -దామోదర్ గౌడ్ ల కూతురు మనీష గౌడ్ లను మోకు దెబ్బ నాయకులు ఆశీర్వదించారు. మండలం లోని మహేశ్వరంలోని కౌండిన్య ఫంక్షన్ హాలులో జరిగిన ఈ వివాహానికి వరంగల్ ఉమ్మడి జిల్లా మన తెలంగాణా దిన పత్రిక బ్యూరో కామగోని శ్రీనివాస్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాటం సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, ఎన్ టీవీ ఉమ్మడి జిల్లా స్టాఫర్ అరుణ్ గౌడ్, వరంగల్ జిల్లా గోపా ప్రధాన కార్యదర్శి డా. బొమ్మెర కుమారస్వామి గౌడ్, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్,పట్టణ అధ్యక్షులు గండి,గిరి గౌడ్,నర్సంపేట మున్సిపాలిటి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, తాబేటీ రవి గౌడ్, బత్తిని సాంబయ్య గౌడ్, తాళ్లపెల్లి కుమార్ గౌడ్, నాగేల్లి సారంగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ హజ్ కమిటీ ఛైర్మన్‌ను ఖుస్రో పాషాను శాలువాతో సత్కరించిన అడ్వకేట్ వాజీద్



వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 21 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ పోచమ్మ మైదాన్ ప్రాంతంలోని గురువారం మండి బజార్ నయా మదర్సా లోని ముస్లిం మైనార్టీ కమిటీ సభ్యులు మరియు మైనార్టీ నాయకులు ఖుస్రో పాషా ను మర్యాదపూర్వకంగా కలిశారు ఈసందర్భంగా అడ్వకేట్ వాజిద్ తెలంగాణ రాష్ట్ర హాజ కమిటీ నామి నేటెడ్ చైర్మన్ ఖుస్రో పాషా ను కలసి పూల బోకే అందించి శాల్వాతో సన్మానించడం జరిగింది ఈ సమయంలో వాజీద్ మాట్లాడుతూ ఖుస్రోపాషా ముస్లిం కమ్యూనిటీకి ఆయన చేసిన సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గా నియమించారు ఖుస్రో పాషా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు హజ్ కమిటీ నాయకులకు అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు నా బాధ్యతను సక్రమంగా మర్యాదపూర్వకంగా స్వీకరిస్తానని ప్రతి ముస్లిం మైనార్టీలకు న్యాయం చేస్తానని ముస్లిం మైనార్టీలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు నా కార్యకర్తలను అందరికీ ఎల్లవేళ ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో మజీద్ ఇమామ్లు మౌజోనులు ముస్లిం నాయకులు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ధరణి పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలి

### గ్రామ పంచాయతీలో

### క్లస్టర్ లెవెల్ సమావేశాలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మార్చి 21, సూర్య న్యూస్: జిల్లాలోని నర్మెట మండలంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డ్ రూమ్ ను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల గురించి ఆరా తీశారు. అంతేకాకుండా పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ధరణికి సంబంధించిన దస్త్రాలను తనిఖీ చేసి, సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించి, ఈజీఎస్ పెండింగ్ పనులన్నీ గడువు లోగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే గ్రామ పంచాయతీలో క్లస్టర్ లెవెల్ సమావేశాలను నిర్వహించాలని అన్నారు. ఈజీఎస్, శానిటేషన్ పనులపై యాక్షన్ ప్లాన్ లను త్వరగా రూపొందించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీపై ఆరా తీశారు. అదే విధంగా ఐకేపీ ద్వారా విద్యార్థుల స్కూల్ యూనిఫాం కుట్టే పనులు త్వరితగతిన పూర్తిచేయాలని తెలిపారు. కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, పరిసరాల్లో చెత్తను తొలగించి ప్రజల సౌకర్యార్థం కుర్చీలు లేదా బెంచీలు



వేయించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ మహిపాల్, ఎంపిడిఓ ఖాజా మొహినుద్దీన్, సిబ్బంది, పాల్గొన్నారు.





## ఎంసిఎంసి , మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి21, మేజర్ న్యూస్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ఎంసిఎంసి, మీడియా సెంటర్‌ను గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంసిఎంసి, మీడియా సెంటర్లలో విధులు నిర్వహించే సిబ్బంది తో పాటు అక్కడ చేసిన ఏర్పాట్ల గురించి సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జివి భానుప్రసాద్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను పరిశీలించి ఇప్పటి వరకు ఏమైనా ఫిర్యాదులు వచ్చాయా అని సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదు లకు సంబంధించిన సమాచార నివేదికను ఎన్నికల విభాగానికి అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీర్ భూపాల్, ఫీల్ పబ్లిసిటి



ఆఫీసర్ శ్రీధర్, ఎంసిఎంసి సభ్యులు పిన్నింటి శివకుమార్, సుబ్రహ్మణ్యేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

### మైనింగ్ ఆఫీసర్ కి వినతి పత్రం అందజేసిన తండావాసులు

### ముని దేవుని ఆలయాన్ని పునర్ నిర్మించాలి

### తండావాసులు హచ్చు వెంకన్న



నెల్లికుదురు మార్చి 21 మేజర్ న్యూస్(సూర్య) క్రషర్ సమీపంలో ఉన్న తండాలను సంరక్షించాలని నల్లగుట్ట తండ గ్రామపంచాయతీ కి చెందిన రైతులుఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గురువారం మండలంలోని నల్లగుట్ట తండా గ్రామపంచాయతీ రైతులు మహబూబాబాద్ జిల్లాలోనిమైనింగ్ కార్యాలయంలో మైనింగ్ అధికారి ఏజి నిరంజన్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం తండావాసులుమాట్లాడుతూనైనాలశివారులోఉన్న స్టోన్ క్రషర్ లోవాడుతున్న వరుస బాంబు పేలుళ్ల కారణంగావ్యవసాయ భూములతో పాటుఇండ్లు బీటలు ఏర్పడి కూలిపోయే వరకు వస్తున్నాయని,పురాతన కాలం నుండిగుట్టపై గిరిజనుల ఆరాధ్య దైవం మునిదేవుడి,కోనేరుస్థానాన్ని సైతం క్రషర్ తవ్వకాలలో భాగంగా ధ్వంసం చేశారని,ప్రతి ఉగాదికిజ్యోతి దర్శనం ఇచ్చేవారనివచ్చిన మరుసటి రోజు పండుగ చేసుకునేవారమనిదాంతో తండావాసులకుఏపనిలోనూ కలిసి రావడం లేదనిక్రషర్ తవ్వకాలను ఆపి,గుట్టపై తిరిగి ముని దేవుడిఆలయ నిర్మాణం చేపట్టాలని,పంట పొలాలకు నష్టం కలగకుండా చూడాలని పలుఅంశాలపై మైనింగ్ అధికారులకు వినతి పత్రం అందజేశామనిఅన్నారు.ఈ కార్యక్రమంలో గుగులో తుహచ్చు ,గుగులోతు వెంకన్న, సురేష్, రమేష్, శ్రీను, మంగు, సంతోష్, శంకర్, గోప, పాండు, రవి, హేమ, బిక్షపతితదితరులు ఉన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలి

## పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాకు కేంద్ర బలగాలు

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి

## శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

## ప్రజలు ధైర్యంగా వచ్చి ఓటు హక్కును వినియోగించుకోండి

## సి -విజిల్ యాప్ ద్వారా కంప్లైంట్ చేయచ్చు మరియు అప్ ను సద్వినియోగం చేసుకోండి



మహబూబాబాద్,టౌన్,మార్చి 21, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ జిల్లాలో జరుగబోయే ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ అన్నారు. గురువారం మహబూబాబాద్ టౌన్ ఎమ్మార్వో సెంటర్ నుండి అండర్ బ్రిడ్జి మీదుగా మదర్ తెరిసా విగ్రహం నుండి, బస్సు స్టేషన్, జింకల సెంటర్, అయ్యప్ప టెంపుల్, మీదిగా తిరిగి ఎమ్మార్వో సెంటర్ వరకు పోలీస్ కవాతు నిర్వహించారు.ఈ రోజు కేంద్ర బలగాల అధికారులతో జిల్లా ఎస్పీ అదనపు ఎస్పీ జోగుల చెన్నైయ్య, ట్రైనీ ఐపీస్ పండరి చేతన్, డిఎస్పీలు, సీఐ లు, ఎస్.ఐ లు,తో కలసి కవాతు లో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు సంబంధించి జిల్లా కుకేంద్ర బలగాలు వచ్చాయని త్వరలో మరిన్ని బలగాల వస్తాయని అన్నారు. రాబోయే ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుండే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు . జిల్లా లొ మొత్తం 1783 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో కొన్నింటినిసమస్యాత్మక కేంద్రాలుగాగుర్తించడం జరిగింది అన్నారు.ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామంలోని ప్రజలంతా ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉన్నప్పుడే గ్రామము, జిల్లా అభివృద్ధి చెందుతుందని కావున ప్రజలంతా వర్గ బేధాలు లేకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని ఒకరికి ఒకరు కలిసి మెలిసి సామరస్యంగా ఉండాలని తెలిపారు. ప్రజలంతా ఎలక్షన్ సమయంలో పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. కవాతు అనంతరంపారామిలిటరీ సిబ్బంది మరియు జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది తో మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడెన్స్ ప్రకారం విధులు నిర్వహించాలని,పారామిలిటరి దళాల అధికారులకు ఎన్నికలకు సంబంధించి తగు సూచనలు చేశారు.






## బుద్ధారంలో గర్భిణీలకు పౌష్టికాహార అవగాహన



గణపురం మార్చి 21 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని బుద్ధారం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ పక్వాడ్ గర్భిణీలకు తల్లులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అప్సర సుల్తానాఆధ్వర్యంలో అంగన్వాడీ బుద్ధారం మూడవ సెంటర్ లో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు మహిళలకు వారి ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని పోషకాలతో కూడిన ఆహార నియమావళిని అలవాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణీలు బాలింతలు పౌష్టిక ఆహారం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని చిరుధాన్యాలు తీసుకోవడం ముఖ్యమని ఈ సందర్భంగా తెలిపారు .ఈ కార్యక్రమంలో మూడవ సెంటర్ అంగన్వాడీ టీచర్ ఆలూరి కోమల గండ్ర పద్మ ఫస్ట్ సెంటర్ ,కళ్యాణి టీచర్ సెకండ్ సెంటర్, ఆయాలు అనిత ,ప్రమీల, సమ్మక్క, ఆశా వర్కర్లు జీ లత, జి భార్గవి, గర్భిణీలు అఖిల, తల్లులు శ్రీమ, నడి గొట్టు సుప్రియ, పాల్గొన్నారు.



## ఓటుహక్కు మీ వజ్రాయుధం: అడిషనల్ ఏ.ఎస్.పి చెన్నయ్య

డోర్నకల్ మార్చ్ 21: మేజర్ న్యూస్ (సూర్య): త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డోర్నకల్ లో పోలీస్ సిబ్బంది,పారామిలిటరీ సిబ్బంది స్పెషల్ పార్టీ పోలీసులు కవాతును నిర్వహించారు.పోలీస్ స్టేషన్ నుండి బయలుదేరిన కవాతు బాబుజగ్గీవన్ రావు విగ్రహం నుండి ఎస్సీ,బీసీ కాలనీ,సుభాష్ స్ట్రీట్ మెయిన్ బజార్,మసీద్ సెంటర్, బ్యాంకుకాలనీ,గాంధీ సెంటర్ ఎన్టీఆర్ సర్కిల్ వరకు చేరుకోని ఈ సందర్భంగా అడిషనల్ ఏ.ఎస్.పి చెన్నయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు అనేది వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటర్లను ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోనేల ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.సమస్యాత్మకమైన గ్రామాలను గుర్తించి పోలింగ్ సజావుగా సాగే విధంగా అన్ని ఏర్పాట్లను చేస్తామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పి తిరుమలరావు డోర్నకల్ సిఐ బంధం .ఉపేందర్ రావు బయ్యారం సిఐ రవి డోర్నకల్ ఎస్సై సంతోష్ కుమార్ ఏఎస్ఐ కోటేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర గాయకులు వీరబోయిన ఉపేందర్ యాదవ్ పోలీస్ సిబ్బంది,రవి,సైదులు,కృష్ణ మహిళ పోలీసులు దేవి,నస్రిన్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఆల్ పెన్షనర్స్ మండల అధ్యక్షునిగా కృష్ణమూర్తి

గణపురం మార్చి 21 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ అల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా కృష్ణమూర్తి. ప్రధాన కార్యదర్శిగా మార్త రమణయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం గణపురం మండల కేంద్రంలోజిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి. ప్రధాన కార్యదర్శి జనగాం కర్ణాకర్ రావు. మహిళా కార్యదర్శి దాస్యం వరుణాకుమారి. ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఏనువంక నరసయ్య. ఉపాధ్యక్షులుగా ఇంకుపాప్ అలీ. బోనాల శంకర్. జంగిలి సుధాకర్. కోశాధికారిగా మామిళ్ల చంద్రమౌళి. ప్రచార కార్యదర్శిగా జూనూతుల రవీందర్ రెడ్డి .కార్యదర్శులుగా రేగురి లక్ష్మారెడ్డి. తాళ్లపల్లి అంజయ్య. సిరంగి భద్రయ్య. లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా పెండ్యాల బ్రహ్మయ్య .పరిశీలకులుగా లింగంపల్లి పాపారావు. పుప్పాల రామారావు లు.పాల్గొన్నారు.



# పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్**



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 21, మేజర్ న్యూస్: పదో తరగతి వార్షిక పరీక్షా కేంద్రాలను గురువారం హనుమ కొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించి తనిఖీ చేశారు. హనుమకొండ నయిమ్ నగర్‌లోని తేజస్వి హై స్కూల్, హసన్పర్తి మండలం భీమా రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను ,విద్యార్థుల హాజరు శాతాన్ని ఆయా పరీక్ష కేంద్రాల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్ష లను పకడ్బందీగానిర్వహించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

# ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలిసి బీఆర్ఎస్ నాయకులు



శాయంపేట, మార్చి 21, సూర్య న్యూస్: నూతనంగా శాయంపేట పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐగా వచ్చిన ఎస్ఐ ప్రమోద్ కుమార్‌ను గురువారం బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. శాయంపేట ఎంపిపి మెతుకు తిరుపతి రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, శాయంపేట వైస్ ఎంపిపి రామ్ శెట్టి లతాలక్ష్మా రెడ్డి, తహరాపూర్ ఎంపిటిసి గొట్టిముక్కుల స్వాతి విష్ణు వర్ధన్ రెడ్డి, మైలారం ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్, పరకాల మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ రేణికుంట్ల సదయ్య , టీఆర్ఎస్ మండల యాత్ ప్రెసిడెంట్ మారపల్లి మోహన్, తహారాపూర్ వార్డు మెంబర్ కొమ్ముల సంతోష్లు ఎస్ఐ ను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.

# ప్రతి ఓటరు ఎన్నికల్లో ఓటు వేసే విధంగా చైతన్య పరచాలి




**ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా**

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 21 ,మేజర్ న్యూస్: ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు ఎన్నికల్లో ఓటు వేసే విధంగా చైతన్యపరచాలని ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో స్వీప్ ఆధ్వర్యంలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో వివిధ శాఖల అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, అపార్ట్మెంట్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ఓటరు చైతన్య కార్యక్రమాలపై సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా మాట్లాడుతూ స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతున్న ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఓటరు చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఓటరు చైతన్యంపై పలు అవగాహన కార్యక్రమాలను స్వచ్ఛంద సంస్థలు, అపార్ట్మెంట్స్ అసోసియేషన్లు చేపట్టాలని కోరారు. జిల్లా పంచాయతీ అధికారి, స్వీప్ నోడల్ అధికారి లక్ష్మి రమాకాంత్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్యం పై కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటును ఎన్నికల్లో వినియోగిస్తామని ప్రతిజ్ఞ



చేశారు. సమావేశంలో డీఆర్వో వై. వి. గణేష్, జిడబ్ల్యూఎంసీ కాజిపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, డిఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, మెప్మా పీడి భద్రు నాయక్, డీడబ్ల్యూవో మధురిమ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు, అపార్ట్మెంట్స్ అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

**నూతన విద్య విధానం రద్దు చేయాలి**

**పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి మస్తాన్,**

**జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్**

బయ్యారం మార్చి 21 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలో పి డి ఎస్ యు మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్దేవ్ ల గోడ పోస్టర్ల అవిష్కరణ చేశారు . భగత్ సింగ్ ఇచ్చిన స్ఫూర్తితో బి.జె.పి. మతోన్మాద పాలనకు వ్యతిరేకంగా యువతరం, విద్యార్థిలోకం ఉద్యమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి మస్తాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భారతదేశ విముక్తి కోసం, స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం తమ విలువైన ప్రాణాలను భారత జాతికి అంకితం ఇచ్చారు. ఉరితాడును ముద్దాడి అమరులయ్యారు. భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో యువత యువజన పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. అమెరికా, రష్యా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. దేశంలో రోజురోజుకీ మతోన్మాదం, ఫాసిజం పెరుగుతుంది అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో విఫలం అయ్యాయన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారి పడుతున్నారన్నారు. సమానత్వం, సమసమాజకోసం జరుగుతున్న పోరాటంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడిదారీ విధానానికి, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం దోపిడీ, పీడన లేని నూతన వ్యవస్థ కోసం యువతీ యువకులు తిరుగుబాటుకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 15 నుండి 30 వరకు భగత్ సింగ్, రాజు గురు సుఖదేవ్ ల వర్ధంతులను పి.డి.ఎస్.యూ. –పి.వై.ఎల్. ఆధ్వర్యంలో గ్రామగ్రామాన, వాడవాడనా జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా కోశాధికారి కొత్త సికేస్, రామకృష్ణ, ప్రభు, మహేందర్, ప్రకాష్, కళ్యాణ్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

